

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు: నిర్దేశించిన విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగర పాలక సంస్థ డేటా ఎంట్రీ ఆపరేటర్లను కమిషనర్ వికాస్ మర్మత్ హెచ్చరించారు. బుధవారం కార్పొరేషన్‌లోని ఏపిజె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో నగర పాలక సంస్థ కార్యాలయం డేటా ఎంట్రీ ఆపరేటర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ఆలస్యంగా వచ్చిన 18 మంది సిబ్బందికి షో కాజ్ నోటీసులు జారీ చేసి వివరణ తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఎపి సేవా పోర్టల్, జగనన్నకు చెబుదాం, స్పందన, కమాండ్ కంట్రోల్ విభాగాల నిర్వహణ వంటి విధులను క్రమం తప్పకుండా నిర్వహించాల్సి ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధుల నిర్వహణలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు.

మాట్లాడుతున్న కమిషనర్

'రంగడు'కు పంగనామాలు..!

- కేజీ బంగారం, 220 గ్రాముల వెండి మాయం
- వడ్డీ లెక్కలు తారుమారు
- కొనసాగుతోన్న ఎసిబి సోదాలు

రంగనాయకస్వామికి అక్కడ పనిచేసే ఉద్యోగులు, సిబ్బంది పంగనామాలు పెట్టారు. దేవుడికి భక్తులు ఇచ్చే కానుకలు కాజేశారని తెలుస్తోంది. ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మూడ్రోజుల నుంచి బుధవారం ఎసిబి అధికారులు గుడిలో సోదాలు నిర్వహిస్తున్నారు. ఇంకా కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు అవినీతి బయట పడింది. పది సంవత్సరాల కాలంలో ఇదంతా జరిగినట్టు తేలింది. ఎడిటెట్టు దొరక్కుండా ఈ తంతు సాగినట్లు ఎసిబి అధికారులు గుర్తించారు. గురువారం కూడా సోదాలు నిర్వహించ నున్నారు. ఈ వ్యవహారంలో భక్తులు మనోభావాలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

రంగనాయకస్వామి గుడి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

దేవుడు సొమ్ముకు భద్రత లేకుండా పోతుంది. భక్తులు స్వామి వారికి అందజేస్తున్న కానుకలు, భూములను అక్కడే తిష్ట వేస్తోన్న అధికారులు, సిబ్బంది గుటు చప్పుడు కాకుండా కాజేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా దేవాలయాలకు పెద్ద ఎత్తున భక్తుల నుంచి కానుకలు వస్తున్నాయి. దొరికితే దొంగ లేకపోతే దొర అన్నట్లు ఉంది. వ్యవహారం. రంగనాయకుల పేటలోని రంగనాయకుల స్వామి దేవాలయంలో అక్రమాలు జరుగుతున్నాయని, కొందరు వ్యక్తులు ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిని అందుకున్న ఎసిబి డిఎస్‌పి మోహన్‌రావు నేతృత్వంలో ప్రత్యేక అధికార బృందం సోమవారం రంగనాయకుల గుడిలో సోదాలు ప్రారంభించి చాయి. అప్పటి నుంచి రికార్డులు పరిశీలిస్తున్నారు. అధికారులను ప్రశ్నిస్తున్నారు. సుమారు పది సంవత్సరాల నుంచి జరిగిన లావాదేవీలు, భక్తులు సమర్పించిన కానుకలు, దేవుని భూములు లీజుకు ఇవ్వడం ద్వారా వచ్చిన నగదు ఎక్కడ, ఎలా ఉంది అనే విషయాలను ఎసిబి అధికారులు ప్రశ్నించారు. బుధవారం రాత్రి సోదాలు జరుగుతున్నాయి. గురువారం సోదాలు జరగనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పనిచేసిన అధికారులు, ప్రస్తుత అధికారులు, సిబ్బంది, పూజారులు ఎవరు ప్రమేయంతో ఈ అవినీతి జరిగిందనే విషయాలను ఎసిబి అధికారులు ఆరా తీస్తున్నారు. బయట వారిని ఎవరిని అనుమతించకుండా పరిశీలన చేస్తున్నారు. మూడు రోజుల నుంచి రంగనాయకుల స్వామి గుడిలో ఎసిబి సోదాలు సాగుతుండడంతో భక్తులు ఆవేదన, అసహనం వ్యక్తం చేస్తున్న భక్తితో దేవునికి ఇచ్చిన కానుకలు కాజేశారనే ప్రచారం సాగుతుండడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కేజీ బంగారం, 220 గ్రాముల వెండి మాయం..!

రంగనాయకుల స్వామి దేవాలయంలో జరుగుతోన్న ఎసిబి సోదాల్లో అధికారుల పలు విష యాలు గుర్తించారు. భక్తులు సమర్పించిన పలు ఆభరణాలు ఆచూకీ తెలియలేదు. పలు రకాల వస్తువులు మాయం అయ్యాయి. రికార్డుల్లోని అక్కడ లేవని అధికారులు తేల్చారు. సుమారు కేజీ బంగారం ఆభరణాలు మాయమయ్యాయని, ఎసిబి అధికారులు గుర్తించినట్లు తెలిసింది. 220 గ్రాములు వెండి కూడా కనిపించ లేదు. దేవాని మాన్యం భూములు లీజుకు ఇవ్వడం ద్వార అందిన వడ్డీ కూడా లెక్కల్లో కనిపించలేదు. గత పది సంవత్సరాల కాలంలో ఇదంతా జరిగినట్లు బుధవారం సాయంత్రం వరకు గుర్తించారు. గురువారం సోదాలు నిర్వహించనున్నారు. మరికొన్ని అక్రమాలు బయటపడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గుడిలో జరిగిన అవినీతి తంతుతో కొందరు అధికారులు, సిబ్బంది చేతి వాటం ఉన్నట్లు తెలుస్తోంది. ఎవరి ప్రమేయం ఉందో తేల్చే పనిలో ఉన్నట్లు సమాచారం. నేడు పూర్తి వివరాలు బయటకొచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. రంగనాయకులు స్వామి గుడిలో సోదాలు సాగుతుండడంతో జిల్లాలోని మిగిలిన దేవాలయాల్లో అధికారులు, సిబ్బంది హడలి పోతున్నారు. పదేళ్ల నుంచి ఆడిట్ జరుగుతున్నా ఎప్పుడు ఈ విషయాలు గుర్తించలేదు. తూ తూ మంత్రంగా ఆడిట్ నిర్వహించినట్లు ఎసిబి అధికారులు గుర్తించారు. గురువారం మరికొంత సమాచారం అందనుంది.

వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

బకాయి వేతనాలు ఇవ్వండి
- డిఇఒకు భోజన కార్మికుల వినతి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి: భోజన కార్మికుల సమస్యల పరిష్కరించాలని బుధవారం డిఇఒను కలిసి వినతి పత్రం అందజేశారు. 12 నెలలకు వేతనాలు ఇవ్వాలని మెనూ ఛార్జీలు 20 రూపాయలకు పెంచాలని, కనీస వేతనం రూ.6వేలు అయినా ఇవ్వాలని, రాగి జావా చేస్తున్నందువల్ల వంట గ్యాస్, వంట పాత్రలు, గ్యాస్ స్టౌవ్ ప్రభుత్వమే సరఫరా చేయాలి. 7 గంటల నుంచి పనిచేయాల్సిన పరిస్థితి ఉంది.కార్మికుల సంఖ్య పెంచాలని శనివారం తీపి పొంగలి పెట్టాలని మెనూలో ఉంది. చాలామంది టీచర్లు స్వీట్స్ వేయాలని నెయ్యి, కిస్మిస్, బాదం, జీడిపప్పు వేయాలని ఒత్తిడి చేస్తున్నారు. వీటిని పెట్టాలంటే అదనపు మెనూ ఛార్జీ ఇవ్వాల్సిందేనని, లేదంటే అలాంటి ఒత్తిడి తగ్గించాలని కోరడం జరిగింది. హైస్కూల్లో పనిచేస్తున్న వారికి జీతాలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ఈ విషయాలన్నీ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. 31వ తేదీన కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని తెలియజేశారు. జిల్లా కార్యదర్శి రెహానా బేగం, సీనమ్మ, రేవతి, ప్రసన్న, బుజ్జయ్య పాల్గొన్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు: శ్రీ అంకమ్మ తల్లి దేవస్థానం పునర్నిర్మాణం కోసం శాసనసభ సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి అంకమ్మ తల్లి భక్తులు కలసి ఎంతో వైభవంగా నిర్మింపబడుతుంది. దాతలు తోట కోటయ్య భార్య ఆదెమ్మ.రూ.7116 సింగంశెట్టి శంకర్రావు భార్య కాంతమ్మ రూ2,116 తోకల రమేష్ ధర్మపత్ని పద్మజ రూ.1116 మొత్తం కలిపి.రూ 10,348 అమ్మవారికి కానుకగా ఇచ్చారు. కార్యక్రమంలో యెనిమిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

ఉదయగిరి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా

ప్రజాశక్తి-కొండాపురం

ఉదయగిరి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్ అన్నారు. యువజన పాదయాత్ర 154 రోజు కొండాపురం చేరుకుంది. మండలంలోని ప్రజలు స్వాగతం తెలిపారు. పాదయాత్ర ప్రారంభమైంది. కొన్ని పంచాయతీలలో ఆయనకి మహిళలు నీరాజనం పలికారు. అనంతరం మధ్యాహ్నం భోజన సమయానికి పార్లపల్లికి చేరుకుంది. విరామ సమయంలో జెసి దివాకర్ రెడ్డి, భూమా అఖిలప్రియ ఆయనను కలిసి సంఘీభావం తెలియజేశారు. నంద్యాలకు చెందిన తాత తులసి రెడ్డి సుమారు 1500 మంది కార్యకర్తలతో నారా లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం పాదయాత్ర కొండాపురం చేరుకుంది. కొండాపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ శ్రీకష్ణదేవరాయలు ఏలిన గడ్డాన్ని ఇలాంటి ప్రాంతంలో తాను పాదయాత్ర చేయటం అదష్టంగా భావిస్తున్నానన్నారు. ఉదయగిరి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానన్నారు. అంతేకాకుండా ఈ ప్రాంతం మెట్ట ప్రాంతం అని ఇక్కడ కిడ్నీ వ్యాధులతో రోగులు బాధపడుతున్నారని, దీనికి గాను ఈ ప్రాంతంలో డయాలసిస్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఉదయగిరిలోని షాదీ మందిరాన్ని పునరుద్ధిస్తామని తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి రాకముందు అంగన్వాడి కార్యకర్తలకు ఎన్నో హామీలు ఇచ్చి వారికి జీతాలు కూడా సక్రంగా ఇవ్వలేదన్నారు. వారిని ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించమని చెప్పి వారికి వస్తున్న సంక్షేమ పథకాలను కూడా ఎగ్గొట్టారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వైసిపి అరాచక పాలన చేస్తుందన్నారు. బీసీలపై దాడులు చేస్తున్నారని, దీని కోసమే రక్షణ కల్పించే విధంగా చట్టం తెస్తామని తెలిపారు. అంతేకాకుండా బీసీ కార్పొరేషన్ ద్వారా బీసీలకు ఉప కులాలను బట్టి దామాషా వారి పద్ధతులలో నిధులు సమకూర్చుతామని తెలిపారు. కార్యక్రమంలో వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణ రెడ్డి, ఉదయగిరి ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, బొల్లినేని వెంకట రామారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నారా లోకేష్

కమాండ్ కంట్రోల్ సెంటర్ పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు

నగరపాలక సంస్థ కార్యాలయం ప్రాంగణంలో నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్ ను మేయర్ స్రవంతి జయవర్ధన్ బుధవారం అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం నగర మేయర్ స్రవంతిజయవర్ధన్ మాట్లాడుతూ నూతన కంట్రోల్ సెంటర్ ఏర్పాటుతో నగర వ్యాప్తంగా మెరుగైన పారిశుధ్య సేవలు అందించడం సాధ్యమవుతుందని, పారిశుధ్య నిర్వహణ పనులను నిరంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచే పర్యవేక్షించే సాంకేతికతను సెంటర్ లో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మిస్తున్న కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నగర వ్యాప్తంగా జరుగుతున్న అభివద్ధి పనుల పర్యవేక్షణతో పాటు, నగరపాలక సంస్థ అన్ని విభాగాల సమీక్ష సమావేశాలు, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ప్రకతి విపత్తు నిర్వహణ కేంద్రం సేవలు, స్పందన పరిష్కార వేదిక, నగరపాలక సంస్థ సమగ్ర సమాచార విభాగం వంటి వివిధ విధులను నిర్వహించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కర్నూల్ వైసిపికి భారీ షాక్
2 వేల మంది టిడిపిలో చేరిక

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి:కర్నూల్ వైసిపికి బారీ షాక్ తగిలింది. నంద్యాల ప్రాంతానికి చెందిన వైసిపి నేత, అడ్వొకేట్ తాతిరెడ్డి తులసీరెడ్డి తన అనుచరులు రెండు వేల మందితో కలిసి ఉదయగిరి నియోజకవర్గంలోని లోకేష్ సమక్షంలో పార్టీలో చేరారు. బుధవారం ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు.యువగళం పాదయాత్ర కొనసాగుతున్న ఉదయగిరి నియోజకవర్గం పార్లపల్లి వద్ద తులసి రెడ్డి తమ అనుచరులతో వచ్చి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైసిపి అరాచక పాలనను అంతమొందించడానికి కలసి వచ్చే వారందరికీ తెలుగుదేశం పార్టీ ఆహ్వానం పలుకుతుందని లోకేష్ చెప్పారు. సీనియర్లు, కొత్తగా చేరిన వారు కలిసికట్టుగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయానికి కషిచేయాలని కోరారు. కార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ గౌడ్, కర్నూలు పార్లమెంటు అధ్యక్షుడు బి.టి.నాయుడు, మాజీమంత్రులు భూమా అఖిలప్రియ, ఎన్ఎండి ఫరూక్, భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రానైట్ లారీలు అడ్డగింత

ప్రజాశక్తి-గుడ్లూరు

రామాయపట్నం పోర్టు నిర్వాసితులు మరోసారి రహదారికి అడ్డంగా ముళ్ల కంచ వేసి గ్రానైటు లారీలను బుధవారం ఆపివేశారు. మండలంలోని చేవూరు గ్రామానికి చెందిన 12 కుటుంబాలకు చెందిన నిర్వాసితులు పోర్టు యాజమాన్యం పరిహారం చెల్లించకపోవడంతో జాతీయ రహదారి దగ్గర నుంచి పోర్టుకి పోయే రహదారులు చేవూరు దగ్గర ముళ్లకంచ వేసి గ్రానైటు లారీలను ఆపివేయడంతో సమస్య మొదటికి వచ్చింది. రామాయపట్నం ఓడరేవు నిర్వాసితులకి ఎకరానికి 22 లక్షలు నష్టపరిహారం కింద చెల్లించారు. పోర్ట్‌కి పోయే రహదారి కోసం చేవూరు ఎస్‌సి కాలనీకి చెందిన 12 మంది పేద రైతుల దగ్గర పొలాలు స్వాధీనం చేసుకుని రహదారి నిర్మించారు. 12 రైతుకు కుటుంబాలకు చెందిన వారికి పరిహారం చెల్లించకపోవడంతో బాధిత రైతులు వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. దీంతో దిగివచ్చిన పోర్టు యాజమాన్యం అధికారులు త్వరలో పరిహారం చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో గతంలో రెండుసార్లు బాధిత రైతుల తోటి చర్చలు జరిపారు. వారంరోజులలో చెల్లిస్తామన్న పరిహారం ఇప్పటివరకు చెల్లించకపోవడంతో గత్యంతరం లేక బాధిత రైతులు బుధవారం రంగంలోకి దిగి ఓడరేవు రహదారికి అడ్డంగా ముళ్ల కంచి వేసి గ్రానైట్ లోడు లారీలను ఆవేయడంతో సమస్య తీవ్ర రూపం దాల్చింది. పరిహారం చెల్లించే వరకు రహదారి దిగ్బంధిస్తామని బాధిత రైతులు చెప్పడంతో అధికారులు నిర్వాహకుల తోటి చర్చలు జరుపుతున్నారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు చర్చలకు వచ్చేది లేదని బాధిత రైతులు తేల్చి చెప్పడంతో స్థానిక పోలీసులు రంగంలోకి దిగి బాధిత రైతులతో చర్చిస్తున్నారు.

లారీలను అడ్డుకున్న నిర్వాసితులు

యాచకుల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను పొందేందుకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను నగరంలోని యాచకులకు అందించి వారి సంక్షేమానికి కషి చేయాలని కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. బుధవారం పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా 45వ డివిజను పొగతోట తదితర ప్రాంతాల్లో జరుగుతున్న చెత్త సేకరణ పనులను ఆయన పర్యవేక్షించారు. స్థానిక సాయిబాబా మందిరం ప్రాంగణంలో యాచిస్తున్న వారిని గమనించిన కమిషనర్ వారితో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి అర్హులైన వారికి అందించాల్సిన పెన్షన్, ఉచిత గహాలు వంటి సదుపాయాల కోసం అవసరమైన ఆధార్, ఓటర్, రేషన్ కార్డు వంటి పత్రాలను మంజూరు చేసే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. అనంతరం డివిజను పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించారు. విద్యుత్ శాఖ వారు తొలగిస్తున్న భారీ చెట్ల కొమ్మలను స్థానిక ప్రదేశాల్లోనే వదిలేస్తున్నారని, ఆ శాఖ వారితో మాట్లాడి పరిశుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక ప్రజలతో మాట్లాడుతూ క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నగర పాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణలో వాహనాలకు తడి, పొడి చెత్తను విడివిడిగా అందించి మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు సహకరించాలని సూచించారు. కొన్ని వీధుల్లో చెత్తను రోడ్లపై వేయడాన్ని గమనించిన కమిషనర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పరిసరాలను శుభ్రం చేసి అక్కడ వ్యర్థాలు వేయకుండా సమీప ప్రజలకు అవగాహన పెంచాలని కమిషనర్ శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు.స్థానికంగా ఉన్న దుకాణాల నిర్వహకులతో మాట్లాడుతూ ప్రతీ దుకాణం వద్ద డస్ట్ బిన్ లను నిర్వాహకులు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, వ్యర్థాలను డ్రైను కాలువల్లో వేయరాదని సూచించారు. వర్షా కాలాన్ని దష్టిలో ఉంచుకుని నగర వ్యాప్తంగా ఉన్న అన్ని డ్రైను కాలువల్లో పూడికతీత పనులను క్రమంతప్పకుండా నిర్వహిస్తూ, సిల్టు వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా పర్యవేక్షించాలని అధికారులు, సచివాలయాల శానిటేషన్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి, నేతాజీ సుబ్బారెడ్డి, సూపర్‌వైజర్లు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌లు, సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

యాచకులతో మాట్లాడుతున్న కమిషనర్

బడిఈడు పిల్లలు పాఠశాలల్లో ఉండేలా చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు: బడి ఈడు పిల్లలందరూ తప్పనిసరిగా పాఠశాలల్లో ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఎం హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం బుచ్చిరెడ్డిపాలెం మండల పరిధిలోని రేబాల గ్రామ సచివాలయం, జిల్లా పరిషత్ హై స్కూల్, మండల ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే పేదరికం జయించవచ్చని, పేద విద్యార్థులకు మెరుగైన విద్యార్థి అందించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుకోవాల్సిన పిల్లలు తప్పనిసరిగా పాఠశాలలకు వచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నాడు-నేడుతో పాఠశాలల రూపు రేఖలు మారిపోయాయని, తల్లులకు ఇబ్బందులు లేకుండా అమ్మ ఒడి, ప్రయివేటు పాఠశాలలకు దీటుగా విద్యా కానుక కిట్లు, జగనన్న గోరుముద్ద వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించి బడికి పంపించాలని సూచించారు. గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో ప్రకారం 100శాతం పిల్లలు బడిలో ఉండాలన్నారు. సచివాలయ సిబ్బంది తమ క్లస్టర్ల వారీగా సర్వే చేపట్టి బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండేలా చూడాలన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గంగాభవాని, ఎంఈఓ దిలీప్, ఎంపీడీవో పెంచల శ్యామ్, తాసిల్దార్ సుధీర్, సర్పంచ్ భాగ్యలక్ష్మి, హెచ్ఎంలు ఫణీంద్ర, రాజ్యలక్ష్మి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్

ఇఎస్ఆర్ఎం హైస్కూల్లో తనిఖీ

నగరంలోని మూలపేటలో గల ఇఎస్ఆర్ఎం హైస్కూల్ ను కలెక్టర్ ఎం హరినారాయణన్ తనిఖీ చేశారు. బుధవారం మధ్యాహ్నం హైస్కూల్ కి విచ్చేసిన కలెక్టర్ విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చైల్డ్ ఇన్ఫో ప్రకారం విద్యార్థులకు జగనన్న విద్యా కానుక, అమ్మ ఒడి అందించారా, లేదా అని ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు సి ఆర్ యాప్ ఆధారంగా సర్వే చేపట్టి, బడి ఈడు పిల్లలు అందరూ బడిలో ఉండేలా చూడాలన్నారు. తొలుత మూలపేటలోని 40/2 వార్డు సచివాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం అరవింద నగర్ లోని నారాయణ జూనియర్ కళాశాలను పరిశీలించారు. స్టూడెంట్ ఇన్ఫో ప్రకారం విద్యార్థుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని కళాశాల సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్, డీఈవో గంగాభవాని, ఆర్ ఐ ఓ శ్రీనివాసులు, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి, ఎంఇఒ తిరుపాల్, హెచ్ఎం శివరాం ప్రసాద్ తదితరులున్నారు.

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎస్ఆర్ఎం చైతన్య స్కూల్ విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు: ఇటీవల మార్కాపురంలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో కందుకూరు ఎస్ఆర్ఎం స్కూల్ విద్యార్థి ఎస్‌కె ఆశిక్ జిల్లాస్థాయిలో బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపి కయ్యారని తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ట్రెజరర్ , జిల్లా కార్యదర్శి ఎస్‌కె అబ్దుల్ సలాం తెలిపారు. పథకం సాధించిన క్రీడాకారులని ఈనెల 15,16, తేదీలలో విజయనగరం జిల్లాలో జరగబోవు రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొంటారని కోచ్ అఖిల్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్ఆర్ఎం చైతన్య స్కూల్ కరస్పాండెంట్ గౌస్ మొహిద్దిన్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో కూడా రాణించాలన్నారు.



నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-గుడ్లూరు:

మండలంలోని తెట్టు దగ్గర గౌడన్లో దాచి ఉంచిన రెండు లక్షల రూ.40వేల విలువైన 18 బస్తాలు గుట్కా ప్యాకెట్లు చోరీ జరిగిన 24 గంటల్లోపు కావలి మండలం మధురపాడు దగ్గర చోరీ చేసిన బాలకష్ణ, మహేష్ లను అదుపులోకి తీసుకున్నారు. వారి దగ్గర ఉన్న 18 గుట్కా ప్యాకెట్ల సంచులు స్వాధీనం చేసుకుని నిందితులను కందుకూరు కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్ఐ రాములు బుధవారం తెలిపారు. నెల్లూరుకి చెందిన మహేష్, బాలకష్ణ గతంలో ఎత్తుకు చెందిన బాధితుడు రాజు దగ్గర తరచుగా గుట్కా ప్యాకెట్లు కొనుగోలు చేసి అమ్ముకుని డబ్బులు సంపాదిస్తూ ఉండేవారు. ఈసారి గోడౌన్లో ఉంచిన గుట్కా ప్యాకెట్ల సంచుల్ని గోడకి కన్నంవేసి చోరీ చేసి ఎత్తుకొని పోయారు. దీంతో బాధితుడు గుడ్లూరు పోలీసుల్ని ఆశ్రయించడంతో వారు సినీ పక్కీగా నిందితుల్ని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు.

నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు

యువగళాన్ని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-కందుకూరు

ఈనెల 15నుంచి కందుకూరు నియోజకవర్గంలో జరగనున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర పై చర్చించేందుకు కందుకూరు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో కందుకూరు మండల ముఖ్య నాయకులతో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు , పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం బుధవారం సమావేశం అయ్యారు. రాళ్లపాడు ప్రాజెక్టు వద్ద నారా లోకేష్‌కి ఘన స్వాగతం పలికేందుకు అందరూ తరలిరావాలని నేతలు కోరారు. పాదయాత్రలో భాగంగా, వలేటివారిపాలెంలో బహిరంగ సభ జరుగుతుందని, అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేసేలా చూడాలని నేతలు సూచించారు. మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి, మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ నేతలు హాజరయ్యారు.

నేడు, రేపు యువగళానికి బ్రేక్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

తనపైనా, తన కుటుంబంపైనా అసత్య ఆరోపణలని ప్రచారం చేస్తున్న వైసీపీ నేతల ఫేక్ ప్రాపగాండపై టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ న్యాయపోరాటం మొదలుపెట్టారు. గతంలో తప్పుడు వార్తలు రాస్తూ, తనని అప్రతిష్టపాలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న సాక్షిపై పరువునష్టం దావా వేశారు. అనంతరం వైసీపీ నేతలు, సోషల్ మీడియా బాధ్యులు కూడా తనని టార్గెట్ చేస్తూ చేసిన అసత్య ప్రచారంపై క్రిమినల్ కేసులు దాఖలు చేశారు. వైసీపీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్, ఏపీ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఏపీ ప్రభుత్వ చీఫ్ డిజిటల్ డైరెక్టర్ గుర్రంపాటి దేవేందర్ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్సీ పోతుల సునీతలపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళగిరి మెజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ కేసులు దాఖలు చేశారు. లోకేష్ పిన్ని కంఠమనేని ఉమామహేశ్వరి అనారోగ్య సమస్యలతో బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ ఆత్మహత్యపై వైసీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుర్రంపాటి దేవేందర్ రెడ్డి లోకేష్‌పై సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేశారు. ఉమామహేశ్వరి మరణానికి జూబ్లీ రోడ్డు నెం.45 సర్వే నెం. 273, 274, 275, 276 లలోని 5.73 ఎకరాల భూమి వివాదమే కారణం అని తన సోషల్ మీడియా ఖాతాల ద్వారా విషప్రచారం చేశారు. ఆ వివాదం, ఆ సర్వే నంబర్లు ఫేక్ అని తేలింది. తరువాత గుర్రంపాటి దేవేందర్ రెడ్డి మరో కట్టుకథ అల్లి ప్రచారంలో పెట్టారు. హెరిటేజ్ లో రూ.500 కోట్ల పెట్టుబడులు పెట్టిన ఉమామహేశ్వరిని మోసం చేయడంతో ఆమె ఆత్మహత్య చేసుకుందని తప్పుడు రాతలు రాశారు. తప్పుడు రాతలపై గుర్రంపాటి దేవేందర్ రెడ్డికి తన లాయర్ దొద్దాల కోటేశ్వరరావు ద్వారా నోటీసులు పంపారు. గుర్రంపాటి దేవేందర్ రెడ్డి వైసీపీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్, ఏపీ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఏపీ ప్రభుత్వ చీఫ్ డిజిటల్ డైరెక్టర్ గా పనిచేస్తుండడంతో ఆయా కార్యాలయాలకు నోటీసులు పంపితే తీసుకోలేదు. చివరికి గుర్రంపాటికి వాట్సప్ ద్వారా నోటీసులు పంపారు. సెప్టెంబరు 2022లో తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ.. నారా చంద్రబాబుని సారా చంద్రబాబు నాయుడు అని పిలవాలని కోరారు. హెరిటేజ్ సంస్థ ద్వారా వ్యాపారం చేస్తున్నామని చెబుతూ సారా పరిశ్రమ నడుపుతున్నారని ఆమె ఆరోపించారు. బీ-3 అంటే భువనేశ్వరి, బ్రాహ్మణి, బాబు అని, వీరు రాష్ట్రంలో సారా ఏరులై పారించి కోట్లు గడించారని తప్పుడు ఆరోపణలు చేశారు. భువనేశ్వరి, బ్రాహ్మణి కొట్టుకున్నారని, లోకేష్‌కి మగువ, మందు లేనిదే నిద్ర పట్టదంటూ.. చంద్రబాబు, లోకేష్ లకు మందు తాగనిదే మాట పెగలదని సునీత వ్యాఖ్యానించారు. వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం తనపైనా, తన కుటుంబంపైనా పోతుల సునీత చేసిన దారుణమైన తప్పుడు వ్యాఖ్యలపై నారా లోకేష్ మంగళగిరి కోర్టులో క్రిమినల్ కేసు దాఖలు చేశారు. గుర్రంపాటి దేవేందర్ రెడ్డి, పోతుల సునీతలపై దాఖలు చేసిన కేసుల్లో ఐపిసి సెక్షన్ 499, 500 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోర్టును కోరారు. ఈ కేసులో పిటిషనర్ అయిన నారా లోకేష్ వాంగ్మూలాన్ని మంగళగిరి అడిషనల్ మేజిస్ట్రేట్ కోర్టులో 14వ తేదీ శుక్రవారం నమోదు చేయనున్నారు. యువగళం పాదయాత్రలో ఉన్న నారా లోకేష్ 12న పాదయాత్ర ముగించుకొని బయలుదేరి అమరావతి రానున్నారు. కోర్టు పనిమీద వస్తుండడంతో యువగళం పాదయాత్రకి 13,14వ తేదీలలో విరామం ప్రకటించారు.

మంగళగిరి కోర్టుకు హాజరు

అర్హులైన పాత్రికేయులందరికీ అక్రిడిటేషన్లు

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన పాత్రికేయులు అందరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేస్తూ కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అధ్యక్షతన బుధవారం జరిగిన జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సమావేశం నిర్ణయం తీసుకుంది. బుధవారం కలెక్టరేట్లోని కలెక్టర్ వారి చాంబర్లో జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి మీడియా అక్రిడేషన్ కమిటీ రెండో సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. నిబంధనల ప్రకారం డాక్యుమెంట్లు సమర్పించిన అన్ని చిన్న, పెద్ద పత్రికలు,పిరియాడికల్స్, కేబుల్ ఛానళ్ళకు అర్హత మేరకు అక్రెడిటేషన్లు కమిటీ మంజూరు చేసింది. రెండో సమావేశంలో సుమారు 130 అక్రిడిటేషన్లు మంజూరుకు కమిటీ ఆమోదించింది. తొలుత జిల్లాలో అక్రిడేషన్ల మంజూరుకు చేపట్టిన చర్యలను, వివిధ పత్రికలకు మంజూరు చేయవలసిన జాబితాను, వివరాలను కలెక్టరు కు,కమిటీ సభ్యులకు జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి వివరించారు. అక్రెడిటేషన్ లు పొందిన జర్నలిస్టు లు, హెల్త్ కార్డ్స్ కోసం దరకాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు సాక్షి మస్తాన్ రెడ్డి,ఆంధ్రప్రభ వెంకటేశ్వర్లు, పున్నమి కోటేశ్వరరావు, కెమెరామన్ మాల్యాద్రి,వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ చంద్ర శేఖర్,జిల్లా కార్మిక శాఖాధికారి,వెంకటేశ్వరరావు, ఆర్ టి సి ఆర్ఎం శేషయ్య,హౌసింగ్ పీడీ నాగరాజు, , ఎఇఇ కిషోర్, పిఆర్వోలు రమేష్, రవీంద్ర, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక ఉన్నత పాఠశాలలో పనిచేసి ఇతర పాఠశాలలకు బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు శివజ్యోతి, ఉపాధ్యాయులు వెంకటయ్య, పెంచల ప్రసాద్, రమేష్, రామకృష్ణారెడ్డి, మహమ్మద్ రఫీ, సుధాకర్, బోధనేతర సిబ్బంది అల్లాభక్షు, మజాహర్‌లను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మలత మాట్లాడుతూ బదిలీ అయిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఎంతో నిబద్ధతతో, అంకితభావంతో పనిచేసి విద్యార్థుల, గ్రామస్తుల మన్ననలు పొందారన్నారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల అభ్యున్నతికి వారు చేసిన సేవలను కొనియాడారు. ఎంఇఓ రాజేంద్రకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

టిడిపిలో పలువురు చేరికలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని పల్లిపాడు గ్రామానికి చెందిన రవీంద్రరెడ్డి దాదాపు 100 మంది సభ్యులతో కోవూరు టిడిపి ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పార్టీలో చేరిన సభ్యులకు పసుపు కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్ర ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని, ఈ ప్రభుత్వంతో విసిగి వేసారి పోయారని తద్వారా టిడిపి ప్రభుత్వం వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. రాబోయే ఆరు నెల్లో టిడిపికి కోవూరు నియోజకవర్గం నుండి భారీ చేరికలు జరుగుతున్నాయని ఎవరు వచ్చినా ఆహ్వానిస్తామని తెలిపారు. మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్రచౌదరి, నెల్లూరు పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి చెంచు కిషోర్ యాదవ్, అధికార ప్రతినిధి చెముకుల కృష్ణచైతన్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అండగా 'కాండ్ర యువనేస్తం'

ప్రజాశక్తి-బిట్రగుంట : విద్యార్థులకు అండగా కాండ్ర యువనేస్తం ఉంటుందని కాండ్ర సతీష్‌నాయుడు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి కాలేజీ సమస్యలపై బుధవారం కాండ్ర యువనేస్తం వ్యవస్థాపకులు కాండ్ర సతీష్ నాయుడు కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం 110 విద్యార్థులు చదువుతున్నారని మరో 20మంది చేరేందుకు సిద్ధంగా ఉన్నారని, వారిలో ఎక్కువ మంది నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులే అని తెలిపారు. మధ్యాహ్న భోజన వసతి లేకపోవడంతో పస్తులు ఉంటూ చదువుకుంటున్నట్లు తెలిపారు. దాతృత్వంతో సహకరిస్తే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందనడంతో కాండ్ర సతీష్ నాయుడు స్పందించి వెంటనే విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి బియ్యం అందిస్తానని హామీనిచ్చారు. ఆర్థిక ఇబ్బందులతో యువత విద్యకు దూరం కాకూడదని కళాశాలలో విద్యార్థులందరికీ కాండ్ర యువనేస్తం అండగా ఉంటుందని సతీష్ నాయుడు తెలిపారని పేర్కొన్నారు. గిరిజన జాగృతి వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాపట్ల వెంకటపతి, పిఇటి ప్రత్యూష్ కుమార్, తదితరులున్నారు.

సచివాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం పరిధిలోని ఎస్‌విపాలెం గ్రామ సచివాలయంలో డిజిటల్ అభివృద్ధి అధికారి కలువకుర్తి భవాని స్థానిక ఎంపిడిఒ వెంకట సుబ్బారావుతో కలిసి బుధవారం తనిఖీ చేశారు. గురువారం జరిగే జగనన్న సురక్ష కార్యక్రమంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో మహిళ మృతి

ప్రజాశక్తి-వరికుంటపాడు : దుస్తులు ఉతికి దండానికి వేస్తున్న సమయంలో విద్యుత్ షాక్ గురై మృతి చెందిన ఘటన మండలంలోని ఇస్కపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... గ్రామానికి చెందిన వడ్డే లక్ష్మి (30) బుధవారం ఉదయం దుస్తులు శుభ్రం చేసి తీగకు ఆరబెట్ట వేస్తున్న సమయంలో విద్యుత్ షాక్ తగిలి అక్కడే మృతి చెందింది. ఈ సంఘటన ఉదయం జరిగినప్పటికీ కుటుంబ సభ్యులు వివిధ పనుల మీద, బయటకు వెళ్లారు. మరో కొంతమంది ఉపాధి హామీ పనికి వెళ్లడంతో సకాలంలో విషయాన్ని కనుక్కోలేకపోయారు. ఉపాధి హామీ పనికి వెళ్లి వచ్చిన కుటుంబ సభ్యులు ఇంట్లోకి అడుగుపెట్టగా విద్యుత్ శాఖ గురై నిర్జీవంగా పడి ఉన్న లక్ష్మిని చూసి హాస్పిటల్‌కి తరలించే ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే మృతి చెందినట్లు తెలిసింది. మృతురాలికి భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సామాన్య కుటుంబంలోని లక్ష్మి విద్యుత్ షాక్‌తో మృతి చెందడంపై ఇస్కపల్లిలో ప్రజలను కలచి వేసింది.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-కోవూరు : ఉపాధ్యాయులకు బదిలీలు జరిగినప్పటికీ, బోధనలో బాధ్యతగా వ్యవహరిస్తారని ఏపి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి.డేవిడ్ అన్నారు. కోవూరు మండలం గుమ్మళ్లదిబ్బ జెడ్‌పిహెచ్‌ఎస్ హైస్కూల్లో బుధవారం జరిగిన బదిలీల వీడ్కోలు సన్మానసభకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు ఇందిరాదేవి, అధ్యక్షులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణు, ప్రసన్న, శివకుమార్, మహమ్మద్ రఫీ, మధుసుదన్, సాయి, శివకుమార్, సునీల్, రేణుకదేవి, శ్యామల, గంగాధర్, గుమ్మడి మల్లికార్జునరావు, రవికుమార్, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు, బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం చేసి అభినందనలు తెలిపారు.

'ఫ్యామిలీ ఫిజిషియన్'

ప్రజాశక్తి-సంగం : సంగంలో డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక మెయిన్ బజారులో ప్రజలకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇళ్ల వద్దకు వెళ్లి గర్భిణులు, వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బాధితుడికి శస్త్రచికిత్స

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని రామానాయుడుపల్లికి చెందిన తలదీప చిన హజరత్తయ్య అనే 68 యేళ్ల వృద్ధుడు మోకాళ్ల వ్యాధితో బాధపడుతున్నాడని తెలుసుకున్న ఎంఎల్ఎ ఏడిఎఫ్ ఫోరం ద్వారా శస్త్రచికిత్స చేయించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి గ్రామంలో పర్యటించిన సమయంలో తన సమస్యను ఎంఎల్ఎ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఆయన ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా దాతల సహకారంతో తలదీప చిన్న హజరత్తయ్యకు మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స చేయించారు. సుమారు రూ.1.50 లక్షల విలువ చేసే ఆ పరికరాన్ని ఉచితంగా అందించి శస్త్రచికిత్స పూర్తి చేయించారు. 10 రోజులకు పైగా ఆసుపత్రిలో ఉన్న హజరత్తయ్యకు, సహాయకుడికి ఆహార పదార్థాలు, వసతి సౌకర్యాలు కల్పించారు. బాధితులు ఎంఎల్ఎకు ధన్యవాదాలు తెలియజేశారు.

'సంయుక్త' ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి-కావలి : "సంయుక్త సేవాసంస్థ" ఆధ్వర్యంలో కావలి పట్టణం పరిసర ప్రాంతమైన శివరాం సుబ్బయ్య కాలనీ, చెరువు కట్ట గిరిజన ప్రాంతంలో ముసునూరు నివాసులు మనోజ్ – మౌనిక దంపతుల కుమారుడు అక్షిత్ రామ్‌రెడ్డి 5వ పుట్టినరోజు సందర్భంగా బుధవారం వారి తాతయ్య రామ్మోహన్ రెడ్డి అన్నదానం చేశారు. అంబేద్కర్ నగర్ నివాసులు గుండారి మాధవ సతీమణి గుండారి విజయమ్మ రెండో వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు గుండారి సురేష్ – చారువాక దంపతులు మనవరాలు చిన్నారి దియా ఇందిరా బుడంగుంట గిరిజన ప్రాంతంలో అన్నదానం చేశారు. మరోదాత ముసునూరు నివాసుల ప్రముఖ న్యాయవాది పివి శివ ప్రసాద్ రెడ్డి, వారి తండ్రి పుల్లారెడ్డి జయంతి సందర్భంగా సత్యనారాయణపురంలోని పేదలకు భోజన ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు సురేంద్ర మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా పేదలకు ఆకలి తీర్చిన దాతలు రామ్మోహన్ రెడ్డికి, గుండారి సురేష్ – చారువాక దంపతులకు, న్యాయవాది పివి శివప్రసాద్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

పొదుపు మహిళలకు అదనపు రుణాలు

ప్రజాశక్తి-జలదంకి : పొదుపు రుణాలు తీసుకున్న మహిళలకు అర్హతను బట్టి వ్యక్తిగత రుణాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించిందని కావలి ఏరియా కోఆర్డినేటర్ జి.మధుసూదన్ తెలిపారు. బుధవారం జలదంకి మండలం సంఘం మిత్ర కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులతో పాటు పొదుపు మహిళలకు వ్యక్తిగతంగా రుణాలు అందించాలని, చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునేందుకు అవసరమైన వ్యక్తిగత రుణాలను మంజూరు చేస్తున్నామన్నారు. గ్రూపులతో సంబంధం లేకుండా రుణాలను ఇస్తామన్నారు. ఇప్పటికే జలదంకి సంఘమిత్ర పరిధిలో ఉన్న బ్యాంకర్లతో మాట్లాడామని తెలిపారు. ఏపిఎం శ్రీనిధి, పి కామాక్షయ్య, ఏపిఎం శ్రీధర్ రావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కారు దొంగలు అరెస్ట్

ప్రజాశక్తి-కావలి : కావలి – 2టౌన్ పరిధిలో కార్ల దొంగతనాలు చేస్తున్న సయ్యద్ సిద్ధిక్ అహమ్మద్, షేక్ అమీర్ అనే ఇద్దరు నేరస్తులను కావలి 2వ పట్టణ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. ఈ విషయమై కావలి డి.ఎస్.పి. వెంకటరమణ ప్రెస్‌మీట్లో తెలియజేశారు. వారిద్దరి వద్ద ఉన్న అపహరించబడిన 2 స్విఫ్ట్ డిజైర్, 1హెండాయ్ 120, మొత్తం 3కార్లను స్వాధీనం చేసుకున్నారు. ఆయన తెలిపారు. 2వ పట్టణ సిఐ సుధాకర్, తన సిబ్బందితో కలిసి నేరస్తుల అరెస్ట్ చేయడాన్ని అభినందించారు.

హజరత్తయ్యకు సన్మానం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన ఎం.హజరత్తయ్యను తహశీల్దార్ రమణారావు, డిప్యూటీ తహశీల్దార్ సతీష్ బుధవారం ఘనంగా సన్మానించారు. సీనియర్ అసిస్టెంట్ పెంచలయ్య, జూనియర్ అసిస్టెంట్ రవితేజ, ఎపిఒ రాజేంద్రప్రసాద్, వీఆర్ఒలు మీరావలి, అమానయ్య, నరేష్, గణేష్, అరుణమ్మ, చిన్నమ్మ, కంప్యూటర్ ఆపరేటర్ విశ్వనాథ్, వీఆర్ఏలు నాగార్జున, సునీల్, రామకృష్ణ, అటెండర్ శ్రీదేవి తదితరులున్నారు.

ఇంటర్ విద్యార్థులకు పుస్తకాలు అందించాలి

ప్రజాశక్తి-కావలి

నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

విద్యా సంవత్సరం ప్రారంభమై సుమారు రెండు నెలలు గడుస్తున్నా, ఇంతవరకు ప్రభుత్వం జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ నాయకులు దుయ్య బట్టారు. ఈ మేరకు కావలి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కసాయి వీధిలోని ఎస్.ఎఫ్.ఐ. కార్యాలయం నుండి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం అక్కడ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.శ్రీహర్ష, పి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులందరూ మార్కెట్లోకి వెళ్లి పాఠ్యపుస్తకాలను కొనుక్కోవాలని చెప్పడాన్ని ఎస్ఎఫ్ఐ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కాలేజీలోనే విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం కూడా అమలు చేయాలన్నారు. ప్రభుత్వ హాస్టల్లో మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచి, నాడు – నేడు పనులను ప్రారంభించాలన్నారు. హాస్టల్ ప్రారంభమైనప్పటికీ 30 రోజులు గడుస్తుందని తెలిపారు. హాస్టల్ విద్యార్థులు రావలసిన బెడ్‌షీట్లు, ట్రంకు పెట్టెలు, కనీస వసతులు ఇంతవరకు అందకపోవడం వల్ల విద్యార్థులకు అనేక ఇబ్బందులు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హాస్టల్లో మెరుగైన వసతులు సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సూర్య, కావలి అధ్యక్షులు అజయ్, ఉపాధ్యక్షులు ఉదయ్, రాకేష్, సాయిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

'యువగళం' విజయవంతంపై ధన్యవాదాలు

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ బాబు "యువగళం" పాదయాత్రను విజయ వంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. బుధవారం కావలి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. యువనాయకులు నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర కావలి నియోజవర్గంలో జయప్రదం చేసిన నియోజకవర్గ ప్రజలకు, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పేరు పేరునా హదయపూర్వకధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా లోకేష్ పాదయాత్రకు జనం లేరంటూ వైసిపి అసత్య ప్రచారం చేయడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమనిన్నారు.

మాట్లాడుతున్న మాలేపాటి సుబ్బానాయుడు

సోషల్ మీడియాలో రాసినోళ్లకు.. మాట్లాడినోళ్లకు కళ్లున్నాయా.. అంటూ ప్రశ్నించారు. లోకేష్ బాబుకి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే పిచ్చిపిచ్చిగా మాటలు మాట్లాడుతున్నారన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. వైసిపి నాయకులు ఇటువంటి ప్రచారాలు చేయడం మాని, కావలి నియోజకవర్గంలో జరిగే కార్యక్రమాలపై దృష్టి సారించాలని హితువు పలికారు.

'యువగళం' అట్టర్‌ఫ్లాప్ : రామిరెడ్డి

ప్రజాశక్తి-కావలి

మాట్లాడుతున్న ఎంఎల్ఎ రామిరెడ్డి

కావలి పట్టణంలో జరిగిన లోకేష్ యువగళం పాదయాత్ర అట్టర్ ఫ్లాప్ అయిందని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎంఎల్ఎ నివాసంలో బుధవారం రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో కనీసం 15మంది ముఖ్య నాయకులు కూడా పాల్గొనలేదన్నారు. పాదయాత్ర అట్టర్ ఫ్లాప్ అయిందని, ఈ పాదయాత్ర వల్ల తమ నెత్తిన పాలు పోసినట్టు అయిందని తెలిపారు. తమకు మేలు జరిగిందని తెలిపారు. బిపిఎస్ సెంటర్లో జరిగిన బహిరంగ సభలో ఫ్లెక్సీలో ఉన్న తన ఫోటోను చూపించి కావలి నియోజకవర్గ అనకొండ అని మారుపేరు తనకు లోకేష్ పెట్టారని తెలిపారు. ఆయితే తాను కూడా లోకేష్‌కు మారుపేరు పెడుతున్నానని, ఇప్పటి నుంచి ప్రతి ఒక్కరూ లోకేష్‌ను బజ్జీల బుజ్జి కొండా అని పిలవాలని తెలిపారు. గత టిడిపి హయాంలో చంద్రబాబునాయుడు 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా పరిపాలించినప్పుడు కావలి పట్టణానికి ఏం చేశారంటూ ప్రశ్నించారు. ముసునూరులో పేదలందరికీ ఇచ్చిన ఇళ్లల్లో స్వచ్ఛందంగా కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి రూ.35 లక్షలకు, రూ.50 లక్షలకు ప్రభుత్వానికి ఎదురిచ్చి పేదలకు ఇల్లు స్థలం ఇచ్చారని తెలిపారు. ఈ విషయాన్ని కూడా గుర్తించలేని ఆయన నాయకుడా అని ఆగ్రహం వ్యక్తం చేశాడు. తన ప్రతాపం ఏంటో చూడాలంటే లోకేష్ కావలి నియోజకవర్గం నుంచి ఎంఎల్ఎగా పోటీ చేయాలని సవాల్ విసిరారు. తాను లోకేష్‌పై 50 వేల మెజార్టీతో గెలుస్తానని, తాను లోకేష్‌పై గెలవలేక పోతే శాశ్వతంగా రాజకీయాలకు పూర్తిగా స్వస్తి చెప్తానని సవాల్ విసిరారు. తన సవాల్‌ను లోకేష్ బాబు స్వీకరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్‌యాదవ్, బోగోలు మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, పట్టణ ఫ్లోర్ లీడర్ కనుమర్లపూడి నారాయణ, పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, శ్రీశైలం ట్రస్ట్ సభ్యులు కేతిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి, అల్లూరు మండల అధ్యక్షుడు నీలం సాయి, దండ కృష్ణారెడ్డి, నాయకులు ఏగూరి చిన్న పుల్లయ్య, కుందుర్తి కామయ్య, కుందుర్తి శ్రీనివాసులు నాగేశ్వరమ్మ, మహేశ్వరీ, వైస్ ఎఎంసి చైర్మన్ ఓటు శ్రీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాపై గెలవండి ఎంఎల్ఎ గారూ..

ప్రజాశక్తి-కావలి : నారా లోకేష్ బాబును కావలికి వచ్చి పోటీ చెయ్యమని ఛాలెంజ్ చేస్తున్న కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి గారూ.. వికలాంగుడైన తనతో పోటీ చేసి గెలవాలని వికలాంగుల హక్కుల వేదిక జాతీయ కార్యదర్శి మండవ వెంకట్రావు ప్రకటనలో సవాల్ విసిరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర నభూతో నభవిష్యతి!" సైకో పోవాలి! "సైకిల్ రావాలి! అన్నట్లుగా కావలిలో జయప్రదంగా ముగిసిందన్నారు. అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వికలాంగులకు ట్రై సైకిల్స్, వీల్‌చైర్స్, సంక కర్రలు, చెవుడు మిషన్లు పంపిణీ చేసిన నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. సైకో దుర్మార్గపు పాలనలో తీసివేత చేసిన పెన్షన్స్, రేషన్ కార్డు తీసివేత వల్ల ఏ నియోజకవర్గంలో కూడా వైసిపికి పుట్టగతులు ఉండవన్నారు. ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఈ నియోజకవర్గంలో చేసిన అక్రమాలు, కబ్జాలు, వికలాంగుల స్థలాలు కబ్జాలు ఎస్‌సి, ఎస్‌టి వికలాంగులపై చేసిన వేధింపులతో కావలి పుచ్చి పోయిందన్నారు. అభివృద్ధి పనులైన రోడ్లు నిర్మాణాలు, రిపేర్లు, తాగునీటి వసతులు లేవన్నారు. మున్సి పాలిటీ చెత్తచెత్తగా ఉందన్నారు. ఎంఎల్ఎకు లోకేష్ బాబు కావాలా.. అని ఎద్దేవా చేశారు. ఎంఎల్ఎకు పోటీకి తానున్నానంటూ, మొదట తనపై గెలవాలని సవాల్ విసిరారు.

మాట్లాడుతున్న మండవ

సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మాట్లాడుతున్న ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి

గ్రామాలలో సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారుల దృష్టికి తీసుకొస్తున్న వివిధ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించేలా చూడాలని ఆత్మకూరు ఎంపిపి కేతా వేణుగోపాల్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సర్వసభ్య సమావేశం అజెండాలో పొందుపరిచిన అంశాలను అధికారులు వివరించారు. అనంతరం ఎంపిపి వేణుగోపాల్ రెడ్డి, జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మి శాఖల వారీగా అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి అధికారులను, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఆత్మకూరు మండలం వాసిలిలో అక్రమాలపై చర్యలు ఇప్పటికీ చర్యలు చేపట్టలేదని ఎంపిటిసి వీర రాఘవులు ప్రశ్నించారు. గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం భవనాలు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ భవనాల కోసం తెచ్చిన సిమెంటు స్వాహా, పంచాయతీ భవనం పాఠశాల భవనం తొలగించినప్పుడు వచ్చిన సామగ్రి స్వాహా వ్యవహారంలో సంబంధితులపై ఏమి చర్యలు తీసుకున్నారని ఆయన ప్రశ్నించారు. ఎంపిపి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతి గ్రామాలను అభివృద్ధి చేసేందుకు నిధులు విడుదల చేస్తున్నారని, ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రులు, ఆయా శాఖల రాష్ట్రస్థాయి అధికారులతో ఇప్పటికే చర్చించి నిధులు విడుదల చేయిస్తున్నారని తెలిపారు. వీటన్నింటితో మండలంలో అవసరమైన అభివృద్ధి పనులను త్వరగా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామీణ ప్రాంతంలో అవసరమైన పారిశుధ్య పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ప్రతిఒక్కరూ పంచాయతీ పరిధిలో ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలియచేస్తే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. తాగునీటి సరఫరా విషయమై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, తహశీల్దారు లక్ష్మినరసింహం, ఎంఇఒ షేక్ నజీర్, వైస్ ఎంపిపిలు కంభంశెట్టి ప్రమీల, పెంచలరావు, సొసైటీ చైర్మన్ వాసిపల్లి లక్ష్మిరెడ్డి, చలపతి, విద్యుత్ శాఖ ఏఈ వంగల్లు వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఏఈ ఖాదర్ మస్తాన్, ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి ఘన స్వాగతం

ప్రజాశక్తి-ఉదయగిరి

మేనిఫెస్టోను అందజేస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

మండలంలోని నేలటూరు ఎస్‌సి కాలనీ మహిళలు పూలు, హారతులతో స్వాగతిస్తూ ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. బుధవారం మండల పరిధిలోని నేలటూరు ఎస్‌సి కాలనీలో ఇత్తడి రమణయ్య ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా బాణసంచాలు, తప్పెట్లతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని, ఆయన అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సచివాలయం పరిధిలోని గ్రామాలలో విస్తృతంగా ఆయన పర్యటిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు బుక్‌లెట్లను అందజేసి పథకాలు అందుతున్నాయా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ సిబ్బంది తక్షణమే సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇన్ని సంక్షేమ పథకాల తో రాష్ట్ర ప్రజలను మన్నులను పొందుతున్న ఏకైక సిఎం ఒక్క జగన్మోహన్‌రెడ్డి అని ప్రజలకు గుర్తు చేశారు. అలాంటి వ్యక్తిని 2024లో అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడం తమ బాధ్యతగా తీసుకొని మరొకసారి సిఎంగా ప్రజలందరూ ఆశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ మల్లికార్జున, జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, సొసైటీ అధ్యక్షులు రమణారెడ్డి, మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య, మండల కో ఆప్షన్ సుభాని, సచివాలయ మండల కన్వీనర్ కల్లూరి కృష్ణారెడ్డి, నాయకులు గానుగపెంట శ్రీనివాసులురెడ్డి, దారపనేని చెన్నకేశవులు, శ్రీనివాసులు, సుబ్బారావు, లక్ష్మీదేవి, లక్ష్మీ నరసయ్య తదితరులున్నారు.

మురుగు నీటిని తొలగించండి : సిపిఎం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని టిడ్కో భవనాలలో నివసిస్తున్న ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ఆత్మకూరు సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్‌రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడ్కో భవనాలలో ఎ.7 ఎ.8 మధ్య మురుగునీరు నిల్వ ఉండడంతో దోమల బెడద ఎక్కువైందని తెలిపారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా టిట్కో భవనాల నిల్వ ఉన్న మురుగు నీటిని వెంటనే తొలగించాలన్నారు. ఈ సమస్యను మున్సిపల్ అధికారులు పాలక వర్గం వెనువెంటనే స్పందించి అక్కడ నివసించే పేదల ఆరోగ్యాలను కాపాడవలసినదిగా ఆయన కోరారు.

అంగన్‌వాడీ కేంద్రానికి కుక్కర్ బహూకరణ

ప్రజాశక్తి-కావలి

స్థానిక 16వ వార్డు బాలకృష్ణారెడ్డి నగర్‌లోని అంగన్‌వాడీ బిట్–2 పాఠశాలకు హ్యాపీ సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్.ఘనీబాషా కుక్కర్‌ను బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా సయ్యద్.ఘనీబాషా మాట్లాడుతూ పట్టణానికి మారుమూల ప్రాంతమైన బాలకృష్ణారెడ్డి నగర్‌లో చాలా నిరుపేద పిల్లలు పాఠశాలకు వస్తున్నారని తెలిపారు. కాబట్టి వీరికి మంచి మెరుగైన వసతులు కల్పిస్తే బాగుంటుందనే ఒక మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సామాజిక కార్యకర్త ఎం.మాలకొండా రెడ్డి, హ్యాపీ సేవాసంస్థ ఉపాధ్యక్షులు విజయ్. దేవరకొండ, సలహాదారులు చేవూరు. ప్రభయ్య, సభ్యులు షేక్.షఫీ, షేక్.చాన్‌బాషా, బంకా.క్రాంతి, అంగన్‌వాడీ టీచర్ వి.కామేశ్వరమ్మ, ఆయా ఆర్.సుశీల, విద్యార్థులు పాల్గొన్నారు.

'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ప్రజా విశ్వాసం పొందిన ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజానీకం మన్ననలను పొందారని ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కొమరిక గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అమలు చేయడాన్ని వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ యాదవ్, గూడూరు ప్రభాకర్ రెడ్డి, గూడూరు శివకుమార్ రెడ్డి, తిక్కవరపు సుధాకర్ రెడ్డి, సర్పంచ్ తిక్కవరపు వసుంధరమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులందరినీ ఓటర్లుగా నమోదు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థ పరిధిలో జనాభాకు తగ్గట్టుగా యువతను ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఎన్నికల సిబ్బందిని కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. బూత్ లెవెల్ అధికారులైన సచివాలయ కార్యదర్శులతో కార్యాలయంలోని ఏ.పి.జె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా శిక్షణను బుధవారం అందించారు. 21వతేదీ నుంచి ఆగస్టు 21వ తేదీ వరకు గడప గడపకు తిరిగే కార్యక్రమం ద్వారా ఓటర్ల నమోదుకు ప్రజలను చైతన్యపరిచి, 18 సంవత్సరాలు దాటిన అర్హులందరినీ ఓటర్లుగా నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో అర్బన్ తహశీల్దార్, నగర పాలక సంస్థ డిసిపి, ల్యాండ్ అక్విజిషన్ తహశీల్దార్, ఈ.డి.టి, ఏ.ఈ.ఆర్.ఓలు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

పవన్ వ్యాఖ్యలపై అపోహలొద్దు

ప్రజాశక్తి-కావలి

జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలను వలంటీర్లు అపార్థం చేసుకున్నారని, జనసేన నాయకులు పేర్కొన్నారు. బుధవారం "జర్నలిస్టు క్లబ్"లో జనసేన పార్టీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమవేశంలో నాయకులు మాట్లాడుతూ వలంటీర్లు వ్యవహార శైలిపై తమ పార్టీ అధినేత చేసిన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకొని దిష్టిబొమ్మలు దగ్ధం చేస్తున్నారని తెలిపారు. సమావేశంలో జనసేన జిల్లా కార్యదర్శి సమ్మును వెంకట సుబ్బయ్య, పోబ్బాసాయి విఠల్, తిరుమలశెట్టి సుధీర్, మన్నెపల్లి రుషికేష్, జి.వెంకయ్య, జి.రవికుమార్, గాదె నాగార్జున, సాధనాల మణికంఠ, చంటి, మస్తాన్, శరణ్, లక్ష్మణ్, ప్రవీణ్, రామకృష్ణ, మంద శ్రీను, ప్రసాద్ రావు, తోట వంశీ, కమలేష్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలకు పరిష్కారం చూపండి

ప్రజాశక్తి-పొదలకూరు : మండలంలో నెలకొన్న పెండింగ్ భూ సమస్యలకు పరిష్కారం చూపాలని బుధవారం ఎంఆర్‌పిఎస్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిడదల శ్రీనివాస్ మాదిగ తహశీల్దార్ వీర వసంతరావుకు విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఆయన పెండింగ్‌లోని భూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు వంగపాటి మునియ మాదిగ, చిడదల వెంకట సుబ్బయ్య మాదిగ, చిడదల వెంకట రమణయ్య మాదిగ, పసుమర్తి ఏడుకొండలు మాదిగ, చిడదల మస్తానయ్య మాదిగ, చిడదల ఏడుకొండలు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి జిల్లాకు కృషి : లోకేష్

ప్రజాశక్తి-ఉదయగిరి : టిడిపి అధికారంలోకి వస్తే తప్పకుండా ఉదయగిరిని జిల్లా చేయడానికి కృషి చేస్తానని జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. బుధవారం నియోజకవర్గంలోని కొండాపురం మండలంలోని పార్లపల్లి గ్రామంలోని లోకేష్ క్యాంప్ కార్యాలయంలో ఉదయగిరి జిల్లా సాధన కమిటీ అధ్యక్షులు డాక్టర్ వేణుగోపాల్, గాజులపల్లి రామిరెడ్డి, షేక్ దస్తగిరి అహమ్మద్, షేక్ ఖాదర్ భాషా, మురళి, బొల్లినేని రామారావు, చెంచల బాబు యాదవ్, శ్రీకుర్తి రవీంద్రబాబు, మన్నేటి వెంకటరెడ్డితో పాటుగా లోకేష్‌ను కలిసి ఉదయగిరి జిల్లా ఆవశ్యకతను వివరించారు. అనాదిగా వివక్షకు వెనుగుబాటితనానికి గురైన ఉదయగిరిలో ఉన్న ప్రజలకు న్యాయం చేయాలంటే ఉదయగిరిని జిల్లా చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. ప్రభుత్వం వస్తే ఉదయగిరి జిల్లాను ఏర్పాటు చేస్తామని చెప్పి ప్రకటించాలని డిమాండ్ చేశారు. స్పందించిన లోకేష్ నాకు ఈ ప్రాంత సమస్యలు ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజల జీవన విధానాన్ని నేను ప్రత్యక్షంగా చూడడం జరిగిందని, తన మదిలో ఉదయగిరి జిల్లా విషయం ఉందని తెలిపారు. ఈ విషయాన్ని గురించి చంద్రబాబు నాయుడుతో తప్పకుండా చర్చించి ఒక నిర్ణయాన్ని తీసుకుంటామని హామీనిచ్చారు.

'యువగళం'కు తరలిన నాయకులు

ప్రజాశక్తి-సీతారామపురం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్ర 154వ రోజు ఉదయగిరి నియోజక వర్గంలోని కొండాపురంలో జరుగుతున్న సందర్భంగా బుధవారం నిర్వహించిన భారీ బహిరంగ సభకు సీతారామపురం నుండి మండల టిడిపి సీనియర్ నాయకుడు చింతల శ్రీనివాసులు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. సుమారు 50 వాహనాల్లో 500 మంది టిడిపి కార్యకర్తలు నాయకులు వెళ్లారు. టిడిపి మండల కన్వీనర్ కప్ప ప్రభాకర్ రాజు, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు రెడ్డి, చెన్నకేశవులు, వెంకటేశ్వర్లు, జాషువా తదితరులున్నారు.



ప్రజాశక్తి-వరికుంటపాడు : కొండాపురం మండలంలో బుధవారం జరుగుతున్న యువగళం పాదయాత్రకు సంబంధించి వరికుంటపాడు మండలంలోని అన్ని గ్రామాల నుండి భారీగా పార్టీ శ్రేణులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ప్రత్యేక వాహనాలలో వీరు వెళ్లి నారా లోకేష్‌ను కలిసి సంఘీభావాన్ని తెలిపారు.

ఉదయగిరిలో లోకేష్ పాదయాత్ర

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

టిడిపి యువనేత నారా లోకేష్ 154 రోజు పాదయాత్ర ఉదయగిరి నియోజకవర్గంలోని చోడవరం శివారు క్యాంప్ సైట్ నుంచి బుధవారం ఘనంగా ప్రారంభమైంది. నియోజకవర్గం కొమ్మి గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కొమ్మి గ్రామచెరువుకు గానుగపెంట నుంచి కొమ్మివరకు సప్లయ్ ఛానెల్‌ను ఆధునికీకరణ చేసి, చెరువులకు నీటిపారుదల మెరుగుపర్చాలని, గ్రామ ఎస్‌సి కాలనీ నుంచి బీమవరప్పాడు అరుంధతీయవాడ వరకు గల గ్రావెల్ రోడ్డును బి.టి రోడ్డుగా మార్చాలని, కొమ్మి గ్రామ శివాలయం నుంచి మాగాణి పొలాల మీదుగా ఊళ్లవాగు వరకు రహదారిని నిర్మించి .గండికట్ల చెరువువద్ద నుండి పొలిమేర మీదుగా ముత్తంవారిపాలెం వరకు రహదారిని ఫార్మేషన్ రోడ్డుగా మార్చాలి. గండికట్ల చెరువు మాగాణి పొలం మీదుగా ముత్తంవారిపాలెం వరకు ఫార్మేషన్ రోడ్డును బి.టి.రోడ్డుగా మార్చాలని, కోరారు. ఉదయగిరి నియోజకవర్గం రామానుజపురం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రామానుజపురం గ్రామచెరువుకు సోమశిల నుంచి నీటి సౌకర్యం కల్పించాలని, గ్రామ రైతులు కోరారు. గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని కుమ్మరికుంట చెరువు కింద 150ఎకరాల ఆయుకట్టు ఉంది.ఈ చెరువుకు వర్షాధారంగానే నీరు వస్తోంది, బాగా వర్షాలు కురిసినా చాలీచాలకుండా నీరుచేరుతోందన్నారు. కొమ్మిలో ఎలిమెంటరీ స్కూలును లోకేష్. సందర్శించారు. చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్న లోకేష్, స్కూల్లో సౌకర్యాలపై ఆరా తీశారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు గూడూరు
I.A. No. 70 / 2022
O.S.NO. 351 / 2021
అబ్బూరి వేణుగోపాల రావు .....పిటీషనరు/ వాది
Vs
1. మేరిగ నందకుమార్ (Died)
2. మేరిగ నారాయణ ప్రియ .....రెస్పాండెంట్లు
R2. మేరిగ నారాయణ ప్రియ
W/o నందకుమార్, రాపూరు గ్రామము మరియు మండలము, ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా.
పైనెంబరు పిటిషనులో 1వ రెస్పాండెంట్ అయిన మేరిగ నందకుమార్ చనిపోయినందున 2వ రెస్పాండెంట్ అయిన మిమ్ములను వారసురాలిగా చేర్చమని పిటిషనరు పిటిషను దాఖలు చేసియున్నారు. సదరు పిటిషను మీ నోటీసు నిమిత్తం తేది. 02-08-2023 న వాయిదా వేసియున్నారు. కావున మీరుగాని మీ తరపు న్యాయవాది గాని ఆక్షేపణలు ఉన్న యెడల పై తేదిన ఉదయం 10.30 గం॥లకు పై కోర్టునందు హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల పై కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానము చేయుదురని తెలుపుచున్నాము.
ఇట్లు,
ఎన్. వెంగళరెడ్డి,
అడ్వకేట్, గూడూరు, సెల్ : 9849609176

డాక్యుమెంట్లు పోయినవి
బడే పేరారెడ్డి, తండ్రి బడే తిరుపతి రెడ్డి, డోర్ నెం. 27/5/484, పద్మావతి నగర్, బాలాజీ నగర్, ఎ.సి.నగర్ పోస్ట్, నెల్లూరు సిటీ నేను తేది:5-6-2023 న నా ఒరిజినల్ రిజిష్టరు డాక్యుమెంట్లు నెం.651/2003 మరియు 2356/2001 ర్లు ఎ.సి.నగర్‌లోని మా ఇంటి వద్ద నుండి జెరాక్స్ తీసుకొను నిమిత్తము బాలాజీ నగర్ సెంటర్‌కు పోవుచుండగా మార్గమధ్యలో జారి పడిపోయినది. ఈ ఒరిజినల్ రిజిష్టరు డాక్యుమెంట్లు ఎవ్వరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలిపి తగిన పారితోషికం పొందగలరు.
బడే పేరారెడ్డి, తండ్రి బడే తిరుపతి రెడ్డి,
డోర్ నెం.27/5/484, పద్మావతి నగర్,
బాలాజీనగర్, ఎ.సి.నగర్ పోస్ట్, నెల్లూరు సిటీ.
సెల్: 99512 96441.

పాస్‌పోర్ట్ పోయినది
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం, కంపసముద్రం గ్రామానికి చెందిన షేక్.నాయబ్ రసూల్, (వయస్సు 34 సం॥లు) తండ్రి షేక్.మహబూబ్ కు సంబంధించిన నెం.M1967547 రు గల పాస్‌పోర్టు పోయినది. తే01-07-2023ది న నెల్లూరు పాలెం నుండి మర్రిపాడుకు బస్సులో వస్తుండగా పోయినది. ఎవ్వరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్సుకు తెలియజేయగలరు.
ఇట్లు
షేక్. నాయబ్ రసూల్
తండ్రి షేక్.మహబూబ్
కంపసముద్రం గ్రామం, మర్రిపాడు మండలం
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
సెల్: 86880 87317